MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 262 | శనివారం 12 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# వైజాగ్ లో మహిళా క్రికెట్ ప్రపంచ కప్ మ్యాచ్



- ఆంధ్రాలో మహిళా క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తాం
- జనవరిలో టి20 అంతర్జాతీయ మ్యాచ్ వైజాగ్ లో
- ఈనెల 8 నుంచి 24 వరకు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏ పీ ఎల్ టోర్నీ
- ఈనెల 14న ఏపీఎల్ క్రికెటర్ల వేలం.. ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యం
- సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వెల్లడి

**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం జూలై 12**

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ నిర్వహించే మహిళల ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు భారతదేశంలో జరుగుతున్న విషయం తెలిసిందే ఇందుకు సంబంధించి మహిళల ప్రపంచ కప్ క్రికెట్ పోటీలకు విశాఖపట్నం వేదిక కానున్నదని మహిళా వరల్డ్ కప్ మ్యాచ్లు విశాఖపట్నంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో నిర్వహించడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు విశాఖపట్నంలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సానా సతీష్ బాబు ఆంధ్ర క్రికెట్ కు సంబంధించి అనేక విషయాలను మీడియాకు వివరించారు ఈ విలేకరుల సమావేశంలో ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ఆర్ వి సుజన కృష్ణ రంగారావు ఉపాధ్యక్షులు ప్రశాంత్ ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు విష్ణు ఆస్కార్ వినోద్ కుమార్ ఆర్ శ్యామ్ సుధాకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూఆంధ్రలో క్రికెట్ అభివృద్దే లక్ష్యంగా అనేక చర్యలు తీసుకుంటున్నామని ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను - మిగతా2లో






## ఈనెల 15 16 సీఎం చంద్రబాబు

# ఢిల్లీ పర్యటన



- అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీకానున్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై వారితో చర్చించనున్న సీఎం

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్ర మాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతో న్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించను న్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న - మిగతా3లో

## 16వ ఉపాధి మేళాను ప్రారంభించిన

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

### దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరిగిన కార్యక్రమాలలో ఎంపికైన అభ్యర్థులకు 51,000 కు పైగా నియామక లేఖలు పంపిణీ

**అంకుశం న్యూస్ అనంతపురంజులై 12 :**

అనంతపురం జిల్లాగుంతకల్లులో రోజ్‌గార్ మేళా కింద కేంద్ర ప్రభుత్వ నూతన ఉద్యోగులకు భారత ప్రభుత్వ భారీ పరిశ్రమలు %డ% ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ నియామక పత్రాలను అందజేశారు. దక్షిణ మధ్యప్రదేశ్ అధికార పరిధిలోని గుంతకల్, సికింద్రాబాద్ మరియు గుంటూరుతో సహా 47 ప్రదేశాలలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాతీయ స్థాయిలో 16వ రోజ్‌గార్ మేళాను గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ - మిగతా2లో





# అనంతపురం, నెల్లూరు జట్ల విజయం

### ప్లేయర్ ఆఫ్ ధి మ్యాచ్ కామిల్.. మల్టీ డే మ్యాచ్ లో 12 వికెట్లు పడగొట్టిన కామిల్

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం జులై 12:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ మ్యాచ్ లో అనంతపురం బౌలర్ కామిల్ కర్నూలు జట్టు పై 12 వికెట్లు తీసి అనంతపురం జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు, అనంతపురం జట్టు 38 పరుగులతో విజయం సాధించింది. ఓవర్ నైట్ స్కోర్ 132/5 పరుగులతో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన కర్నూలు జట్టు 225 పరుగులకు ఆలౌట్ అయింది. కర్నూలు బ్యాటర్లు కరణ్ షిండే 71, ఖానిష్ 55 అర్ధ సెంచరీలు చేశారు. ఈ మ్యాచ్ లకు అంపైర్లుగా సుదర్శన్ ప్రసాద్, అంజిరెడ్డి, స్కోరర్ గా రాఘవేంద్ర నిర్వహించారు

**ఇన్నింగ్స్ విజయం సాధించిన నెల్లూరు**

అనంతపురం క్రికెట్ గ్రౌండ్ లో ఓవర్ నైట్ స్కోర్ 216/7 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు 230 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో నెల్లూరు జట్టు ఇన్నింగ్స్ 59 పరుగులతో విజయం సొంతం చేసుకుంది చిత్తూరు బ్యాట్సమెన్ శశాంక్ 59 అర్ధ సెంచరీ సాధించగా. నెల్లూరు బౌలర్లు అఖిల్ 4, భారత్ 4 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్ లకు అంపైర్లుగా అన్సర్ ఖాన్, ప్రవీణ్ కుమార్ స్కోరర్ గా నరేంద్ర వ్యవహరించారు రేపు టోర్నమెంట్ కు విశ్రాంతి వుంటుందని తిరిగి సోమవారం మ్యాచ్ లు ప్రారంభమవుతాయని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమలింగారెడ్డి తెలిపారు.



# యువత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి...






- ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి...
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి
- ఉపాధి కల్పనే లక్ష్యం
- ఎంపి అంబికా లక్ష్మీనారాయణ
- మెగా జాబ్ మేళాకు భారీ స్పందన...

**అంకుశం న్యూస్ అనంతపురం ,జూలై 12:** చదువుకున్న నిరుద్యోగ యువకులు ఆత్మవిశ్వాసంతో ఉపాధి అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి . తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం పార్లమెంట్ సభ్యులు, ఓబీసీ, కేంద్ర సిల్క్ బోర్డ్, లేబర్, టెక్స్టైల్స్ మరియు నైపుణ్యాభివృద్ధి కమిటీ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి . పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅర్హులైన నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు పొంది ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అలాగే మంచి లక్ష్యాలతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఎదిగి ఆర్థికప్రగతిసాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ యువతకు ఎంతో మార్గదర్శకంగా నిలిచారని అంబికా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు ఈరోజు మెగా జాబ్ మేళా జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ప్రాంతం అనంతపురం జిల్లా మూడవ స్థానంలో ఉందన్నారు. జిల్లాలోని ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి కోసంప్రయత్నంచేసుకుంటారని అలాంటి వారికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తపన పడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయ కమని కలెక్టర్ తెలిపారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూయువతకు ఉపాధి కల్పనే ముఖ్య లక్ష్యంమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిరుద్యోగులను ఆదుకునే విధంగా అనేక పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని భావించి ప్రధాని నరేంద్ర మోది నేతృత్వంలో యువతను అనేక విధాలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తనయుడు డా.జి.వి.వీక్షిత్ మాజీ నగర మేయర్ స్వరూప, ప్రముఖ న్యాయవాది పరిటాల శైలజ వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు నిరుద్యోగ యువతీ యువకులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుంది

కొత్తచెరువు మండలం కేసాపురం సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం న్యూస్ పుట్టపర్తి జులై12:** కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఇందులో భాగంగానే అతి త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడతగా పిఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఐదువేల రూపాయలు రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు శుభవార్త తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కేసాపురం పంచాయతీలో నిర్వహించిన ఇంటింటికి తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అధికారులను వెంకటాపురానికి రప్పించి పది నిమిషాల్లోనే నేటి సమస్యను తీర్చడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమం కొనసాగుతోందని తెలియజేశారు. రాష్ట్రాన్ని దశ దిశ మార్చే అమరావతి రాజధాని పోలవరం నిర్మాణ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవి పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఏపీ తయారవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు మరియు రెండు రిజర్వాయర్లకు హంద్రీనీవా సుదల ప్రవంతి ద్వారా కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మా జెండా అజెండా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని దాన్ని పూడ్చుకుంటూ అభివృద్ధి దిశగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళు తున్నాడని కొనియాడారు. . ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు ఒలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి సాలగ్ గారి శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్నిహామీలు నెరవేర్చిన చంద్రబాబు

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 12:** రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గడం లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండలం శివంపల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇంట్లో ఎంత మంది ఉన్నారు.. ఎవరెవరికి ఏ ఏ పథకాలు అందుతున్నాయన్నది వివరించారు. చాలా చోట్ల సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తమైంది. కొంత మంది పథకాలు రాలేదని చెప్పగా.. అందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చేసింది చెప్పుకోవడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ప్రస్తుతం ప్రజలు చెబుతున్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. కనీసం రాష్ట్రానికి అప్పులు పుట్టే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాక.. ఈ పరిస్థితుల్ని చక్కదిద్దుతున్నారన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.. ఇటు సంక్షేమ పథకాలు అమలు చేయడంలోనూ, అటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. తొలి ఏడాదే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారని.. ఇంకా నాలుగేళ్లలో చేయాల్సింది చాలా ఉందన్నారు. ఇందుకు ప్రజల సహకారం కావాలని శ్రీరామ్ అన్నారు. మరోవైపు తాడిమర్రి మండలంలోని నాయకులతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. సుపరిపాలన కార్యక్రమం గ్రామాల్లో ఏ విధంగా సాగుతోందని ఆరా తీశారు. బూత్ ఇన్ ఛార్జిలు డోర్ టూ డోర్ వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే పార్టీ ఉపేక్షించదన్నారు. కచ్చితంగా ఎవరి బాధ్యత వారు పార్టీలో నెరవేర్చాల్సిందేనని.. ఇది ప్రజల వద్దకు వెళ్లేందుకు మంచి అవకాశం అని శ్రీరామ్ నాయకులతో అన్నారు...

### శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన గ్రామ దేవత

### వీరుళ్ళమ్మ అమ్మని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 12:** అనపర్తి గ్రామ దేవత అయిన వీరుళ్ళమ్మ అమ్మవారు, ఆషాఢ మాసం శుక్రవారం నాడు శాకాంబరీ దేవిగా మహిమతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకాంబరీ దేవి అవతారం ద్వారా తల్లి మానవాళికి ధాన్యం, ఆహారం, జీవనోపాధిని ప్రసాదిస్తుంది. వీరుళ్ళమ్మ అమ్మవారు ఈ పవిత్ర రూపంలో దర్శనమివ్వడం గ్రామ ప్రజలందరికీ అనుగ్రహంగా భావించబడుతోంది. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మన గ్రామ దేవతను శాకాంబరీ రూపంలో దర్శించడం ఎంతో పవిత్రమైన అనుభూతి. ఇది పర్యావరణ పరిరక్షణకు, ప్రజల ఆరోగ్య జీవనానికి గుర్తుగా నిలుస్తుంది. ఇలాంటి ఆచారాలు మన సంస్కృతి పునాది. తరతరాలకు ఇవి గుర్తుగా నిలిచేలా మనందరం కృషి చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడపాటి వెంకట రమణారెడ్డి (గురు భవాని) తదితర ఆలయ కమిటీ సభ్యులు, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత మహిళపై దాడి, అధికార పార్టీ నేతల పై ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్ఆర్‌సీపీ నేతలు

దళితులపై దాడికి పాల్పడ్డవారిని వదిలే ప్రసక్తే లేదు – వైయస్ఆర్‌సీపీ నేతల ఘాటు హెచ్చరిక

బాధితురాలికి న్యాయం జరిగేంతవరకూ వైయస్ఆర్‌సీపీ తరుపున పోరాటం ఆగదు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 12:** అనపర్తి నియోజకవర్గంలోని దుప్పలపూడి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న దళిత మహిళపై దాడి ఘటన సంచలనంగా మారింది. అధికార కూటమికి చెందిన టీడీపీ నాయకుడు ఎస్సీ మహిళపై అమానుషంగా దాడి చేసి తీవ్ర గాయాల పాలయ్యేలా చేశారు. ఈ ఘటనపై ఆగ్రహించిన వైయస్ఆర్‌సీపీ నాయకులు తూర్పు గోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ ఇంచార్జ్ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ,రాష్ట్ర మాజీ హోంమంత్రి తానేటి వనిత,వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా,అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత మహిళను పరామర్శించారు. ఆమెకు ధైర్యం చెప్పి, పూర్తి న్యాయం జరిగే వరకు పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని పునరుద్ఘాటించారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు... ఇది దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడి! తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం-ఎమ్మెల్యే వేగుళ్ళ





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 12:** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నా అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. రాయవరం మండలం, చెల్లూరు, కురకాళ్ళపల్లి, కూర్మాపురం, వెంటూరు గ్రామాలలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు. కూర్మాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ వి.వి.వి.చౌదరితో కలసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది సుపరిపాలనలో భాగంగా చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాసారన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని తెలిపారు. జగన్ నియంతృత్వంతో రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలయిందనిచెప్పారు. ప్రతీ ఇంటిలో చంద్రబాబు పాలనకు ఆశీస్సులు అందుతున్నాయన్నారు. గత ఐదు సంవత్సరాలు దుర్మార్గ పాలన చూసిన ప్రజలంతా ఇప్పుడు సుపరిపాలన చూస్తున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

## అనంతలో 14న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 12 :** అనంతపురం జిల్లాలోని ప్రజలందరూమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 14వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ. ఈనెల 14వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఈలగొలును గ్రామంలో సుపరిపాలనలో
# తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 12:** రంగంపేట మండలం ఈలగొలును గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, ఈ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి, ఇంటింటికి వెళ్ళి ఈ ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దాదాపుగా 7 కోట్ల 52 లక్షల రూపాయలు, రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు, ఈ 11 సంవత్సరాలకాలంలో ప్రధాని మోదీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కర పత్రాలను అందించి, వివరిస్తూ...కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈలగొలును గ్రామంలో జరిగినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన మొత్తం. 8 కోట్ల 34 లక్షల రూపాయలు అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనపర్తి నియోజకవర్గంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు రూ. 160.3 కోట్ల రూపాయలు,రైల్వే శాఖ నుండి 292.10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగిందని అభివృద్ధి కార్యక్రమాలు వివరాల్లోకి వెళితే మొత్తంగా 452.4 కోట్ల రూపాయలు,సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ది మొత్తం రూ. 314.02 కోట్లు జరిగినట్టు ఇంటి ఇంటికి వెళ్ళి వివరించిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల, ఈలగొలును గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## ఆగష్టు 3 న జరిగే బహుజన
# ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మానం

### మద్దతు ప్రకటించిన ప్రజా, కుల సంఘాల నాయకులు..డాక్టర్ పోతుల నాగరాజు



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 12:** రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS )మరియు రిజర్వేషన్ల ఎంప్లాయిస్ఫెడరేషన్( REF )ఆధ్వర్యంలో చేపట్టే బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంకు ఉమ్మడి అనంతపురం జిల్లా లోని కుల సంఘాల, ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించి పోస్టర్ రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోతుల నాగరాజు విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు RPS, వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు మీడియా ప్రతినిధులుతో మాట్లాడుతు, దేశం లో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో వాటా కావాలి అని, చట్ట సభ లలో BC లకు 44%శాతం రిజర్వేషన్ల ను అమలు చేయాలని, విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలో, ప్రయివేట్, కార్పొరేట్ సంస్థ లలో 44%శాతం BC లకు రిజర్వేషన్ కోసం అన్ని పార్టీ లు, ప్రజా సంఘాలు, దళిత, గిరిజన సంఘాలు మద్దతుగా నిలవాలని, బహుజన ప్రతినిధులు ఈ డిమాండ్ కోసం తమ వేదిక లలో గళం విప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాము.. ఈ బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఆగష్టు 3న అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ లో జరుగుతుంది. కావున బహుజన విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, కళాకారులు, రాజకీయ నాయకులు కార్యకర్త లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారుఈ కార్యక్రమం లో బహుజన ప్రజా సంఘాల నాయకులు సాకే శ్రీహరి, చిరుతల విఠల్ గౌడ్, కమ్మన్న, డాక్టర్ ఆర్ నారాయణ నాయక్, ఎస్ సురేష్ బాబు, బాలరాజు,బాషా, మావిటి శ్రీరాములు, పామన్న యాదవ్, టి ఆదినారాయణ, పి జయ రాములు, ఎస్ శ్రీనివాసులు, ఆర్ మహేష్ నాయక్, ఉమా శంకర్,హరి గౌడ్, ఎల్లప్ప,దివిటి సోమశేఖర్ తూముచెర్ల కురుబ హరి, గిరికా మురళి, కప్పల జమదగ్ని, సాయి నాథ్ యాదవ్, మనోజ్ మౌర్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం



**అంకుశం న్యూస్అనంతపురం, జులై 12 :** అనంతపురం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ ఖోతారి మాట్లాడుతూ మీ పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్న లక్ష్యముతో ప్రభుత్వం వారు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థినులకు చిన్న వయసు లోనే పెళ్లి చేసి వారి భవిష్యత్ నాశనం చేయొద్దని సూచించారు. %హాఎ్షశీ% సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థినులను లక్ష్యాలు సాధించుకునే విధంగా వారికీ సహకరించాలని, ఆడపిల్లలు అనే భావన మనసులో నుండి తొలగించుకొని వారిని ధైర్యంగా ఎదగాలని కోరుకోవాలని తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు. 70 మంది విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొని వసతి గృహములో వారి పిల్లలు సంతోషంగా వున్నారని, సిబ్బంది చాలా బాగా చూసుకుంటున్నారని, సమయానికి అన్నీ వారికి అమరుస్తూ చక్కగా చదివిస్తారని, అందువల్లనే గడచిన పదవతరగతిలో యాభై మంది విద్యార్థినీలకు గాను నలభై ఐదు మంది పాస్ అవడమే కాకుండా తొమ్మిది మందికి 500 పైన మార్కులు సాధించినారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ గారు విద్యార్థినీలకు ఆట వస్తువులు తన సొంత నిధులతో అందచేశారు. తల్లితండ్రులు అందరికి ఆటల పోటీలు నిర్వహించడం మరియు బహుమతులు అందచేశారు. అలాగే పదవ తరగతి లో ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన విద్యార్థినులను సన్మానించడం జరిగింది. తల్లి దండ్రులు అందరితో కలిసి భోజనం చేయడం జరిగింది.

## గంజాయి అక్రమ రవాణ
# నియంత్రణే లక్ష్యంగా ఆకస్మిక తనిఖీలు

### – విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరు 1972కు అందించాలన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**అంకుశం న్యూస్ విశాఖపట్నం జూలై 12:** రైళ్ళలో గంజాయి అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా జూలై 11న రాత్రి ఫలక్నుమా ఎక్స్ప్రెస్లో లోకల్ పోలీసు, జి.ఆర్.పి., ఈగల్, ఆర్.పి.ఎఫ్ పోలీసులు మరియు డాగ్ స్క్వాడ్తో సంయుక్తంగా బృందాలను ఏర్పాటు చేసి, ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 11న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – రాష్ట్ర డిజిపి ఆదేశాలతో గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు ఈగల్, లోకల్ పోలీసు, గవర్నమెంట్ రైల్వే పోలీసు, డాగ్ స్క్వాడ్ మరియు రైల్వే ప్రొటక్షన్ పోలీసులతో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి, ఫలక్ నుమా ట్రెయిన్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. గంజాయి ప్రధానంగా ఒడిస్సా రాష్ట్రం నుండి ట్రెయిన్స్ ద్వారా ఇతర ప్రాంతాలకు అక్రమంగా.. రవాణ అవుతుందన్న సమాచారంతో ప్రత్యేకంగా ట్రెయిన్స్ను లక్ష్యంగా చేసుకొని తనిఖీలు చేపట్టామన్నారు. ఈ బృందం విజయనగరం రైల్వే స్టేషనులో ఫలక్నుమా ఎక్స్ప్రెస్లో విశాఖపట్నం వరకు ప్రయాణించి, బృందాలుగా ఏర్పడి అన్ని భోగీల్లోను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి, అధికారులకు ప్రయాణికులతో వ్యవహరించాల్సిన తీరు గురించి విజయనగరం వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ ముందుగా వివరించి, వారు నిర్వర్తించే విధులు గురించి దిశా నిర్దేశం చేసారు. ఫలక్నుమా ఎక్స్ప్రెస్ ట్రెయిన్ లోని అన్ని భోగీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, బ్యాగులను, లగేజ్, సూట్కేసులను నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించామన్నారు.

ఈ తనిఖీల్లో తెర్లాం ఎస్ఐ సాగర్ బాబు, జిఆర్పి ఎస్ఐ మధుసూధనరావు, ఆర్.పి.ఎఫ్. ఎస్ఐ శ్రీధర్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు 40మంది పోలీసు అధికారులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ పోలీసు క్రీడల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించిన వీజీవోలను అభినందించిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు



**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 12:** ఇటీవల అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీసు క్రీడల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించిన టీటీడీ వీజీవోలు సురేంద్ర, రామ్ కుమార్ లు శనివారం తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి తమ పతకాలను చూపారు. టీటీడీ ప్రతిష్ట మరింత పెంచేలా విజయం సాధించిన ఇరువురు భద్రతాధికారులను టీటీడీ చైర్మన్ అభినందించారు.

## సిద్ధార్థ కౌశల్ రాజీనామాను
# ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం.



సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ కౌశల్ రాజీనామాను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఆమోదించింది. 2012 బ్యాచ్కు చెందిన కౌశల్ రెండు రాష్ట్రాల్లో సేవలందించారు. ఇటీవలే వ్యక్తిగత కారణాలతో స్వచ్ఛంద పదవీ విరమణకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు కేంద్రం ఆయన రాజీనామాను అధికారికంగా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఆయన తీసుకున్న ఈ నిర్ణయం పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## టీటీడీ, దేవాదాయ శాఖ సమన్వయ సమావేశం





**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 12:** ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ గౌరవ మంత్రివర్యులు అనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో జె. శ్యామలరావు, దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్ కలిసి దేవాదాయ శాఖ, టీటీడీ మధ్య పెండింగ్లో ఉన్న సంయుక్త అంశాలపై శనివారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కూడా పాల్గొన్నారు. కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ మరియు పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, దేవాదాయ శాఖ ఉపకార్యదర్శి సుధాకర్ రావు, ఏపీ దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ జి.వి.ఆర్. శేఖర్, పలువురు టీటీడీ మరియు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పింఛన్లు,
# ఇల్లు మంజూరు చేయిస్తాం

ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన.. ఎమ్మెల్యే సురేంద్రబాబు



**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం జూలై 12:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు కళ్యాణదుర్గం రూరల్ మండలం ముద్దినాయనపల్లి, కాపర్లపల్లి ఎస్సీ కాలనీ, కాపర్లపల్లి, పీటీఆర్ పల్లి గ్రామాల్లో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అక్కడే మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ముందుకు కదిలారు..ఈ సందర్భంగా లిఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు లి మాట్లాడుతూ గ్రామంలోని ముస్లిం సోదరులు స్మశాన వాటిక కొందరు ఆక్రమించుకున్నారని అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే కి విన్నవించగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆక్రమణలు తొలగించి స్మశాన వాటికకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగభూషణ, చాకలి సరస్వతమ్మ ఇళ్లకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు పింఛన్లు మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు..